# తనకు తాను వెలుగైనవాడు

మహామహోపాధ్యాయ ఆచార్య సచ్చిదానందమూర్తి గారి

**కొన్ని రచనలు/ప్రసంగాల అనువాద సమాహారం**

**ఆచార్య కె. సచ్చిదానందమూర్తి**

**(1924-2011)**

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆచార్య సచ్చిదానందమూర్తి గారి బాల్యం | 13 |
| 2. | శ్రీ భగవద్గీతపై భాష్యకారులైన శంకరులు, రామానుజులు, మాధవుల పరిచయ వాక్యాలు - పరావర్తనం. | 25 |
| 3. | విద్యావిధానం, దాని సంగతత్త్వం | 44 |
| 4. | పంచశీల - పంచతంత్ర | 56 |
| 5. | నీవే ఒక దీపానివి కా | 62 |
| 6. | శ్రీ రమణులు - ఆయన ప్రాధాన్యం | 75 |
| 7. | బౌద్ధ తాత్త్వికచింతన-ఆంధ్రుల సేవ | 77 |
| 8. | శ్రేష్ఠుడైన గురువు | 112 |
| 9. | బౌద్ధం:ఒకసమగ్రవివరణ | 121 |
| 10. | శ్రీమద్ రామానుజాచార్యులు - విశిష్టాద్వైతం | 128 |
| 11. | జీవనసాఫల్యం | 144 |

# 1. ఆచార్య సచ్చిదానందమూర్తి గారి బాల్యం

ఆచార్య సచ్చిదానందమూర్తి జన్మించే నాటికి ఉన్న పూర్వరంగాన్ని కొద్దిగా పరిశీలించడం అవసరం. భారతదేశంలోనికి బ్రిటిషువారు రాక పూర్వం, దేశం చిన్న చిన్న పల్లెటూళ్లతోను, ఎక్కువగా వ్యవసాయ ఆధారిత కుటుంబాలతోనూ నిండి ఉండేది. ఎక్కడికైనా ప్రయాణించాలన్నా చిన్న చిన్న సమూహాలుగా ఏర్పడి బాటసారులు ప్రయాణం చేస్తూ ఉండేవారు. ఆ కాలంలో నీటి వనరులు తగినంతగా లేకపోవడం వల్ల వ్యవసాయం అంతంత మాత్రంగానే ఉండేది. ప్రజల తలసరి ఆదాయం కూడా అంతంత మాత్రమే. జీవనాధారం కోసం వలసలు ఎక్కువగా ఉండేవి. భారతదేశంలో ఎక్కువగా సంచార జాతులేనని, వలసలు ఎక్కువగా ఉండేవని అమెరికా రాజకీయ శాస్త్రవేత్త పర్సీవల్ స్పియర్ తన పుస్తకంలో పేర్కొన్నాడు.

ఏ వ్యక్తి అయినా కుటుంబ, పరిస్థితుల, పరిసరాల, గురువుల ప్రభావానికి లోనవుతాడు. ఇవే ఆ వ్యక్తి పెరిగి పెద్దయిన తరువాత అతని స్వభావాన్ని, ప్రవర్తనను, ఆసక్తిని నిర్దేశిస్తాయని పలు మానసిక, మానవ శాస్త్రాల శాస్త్రజ్ఞులు వ్యక్తీకరించారు. ఆచార్య మూర్తి వికాసానికి ఈ అంశాలు ఎలా దోహదపడినయ్యో పరిశీలించే కృషిలో భాగంగానే, వాటిని ఒక క్రమపద్ధతిలో వివరించే ప్రయత్నం జరిగింది. వీరి కుటుంబ మూలపురుషుడు శ్రీ వెంకటాద్రి చౌదరి. పనుకునూళ్ళగోత్రం. శ్రీ వెంకటాద్రి చౌదరి గారికి నలుగురు ముని మనవలు. వారిలో రెండవ వారి కుమారులైన భావయ్య రంగమ్మల గారి పెద్ద కుమారుడు శీతయ్య. శీతయ్య గారి పుత్రుడు సుబ్బారాయుడు. పిల్లలు లేని కారణంగా వీరు తమ్ముని కుమారుని దత్తత తీసుకున్నారు. సుబ్బారాయుడి కుమారులు వీరభద్రయ్యగారు. వారి కుమారుడు ఆచార్య సచ్చిదానందమూర్తి. వీరి కుటుంబపు ఇంటిపేరు కొత్త. దీని గురించి కొంత వివరించడం సందర్భోచితం. ఆ వంశానికి కొత్త అని ఇంటిపేరు ఎట్లా వచ్చిందని చీరాల కాలేజి సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీ జాగర్లమూడి శివరామప్రసాద్ గారు చాలాసంవత్సరాల క్రితం నన్ను ప్రశ్నించినపుడు, నాకు అంతగా తెలియదని చెప్పాను. అటుపిమ్మట ఇంటిపేర్లు, ఊరిపేర్ల మీద పరిశోధన చేసిన ఆచార్య యార్లగడ్డ బాలగంగాధర రావు గారిని ఈ